neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 17 బుధవారం జూన్ 2026 సంపుటి : 15 సంచిక :362 పేజీలు 12 వెల : 5/-


## జూలై 19నుంచి ఉజ్జయినీ మహంకాళి బోనాలు



హైదరాబాద్,జూన్16నీలగిరి వార్త

తెలంగాణ సంస్కృతి, సాంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఆషాఢ బోనాల జాతర మహోత్స వాలకు ముస్తాబవుతోంది.



# సన్నరకం వరి విత్తనాలు సిద్ధం చేయండి...

హైదరాబాద్,జూన్16నీలగిరి వార్త

ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిర్దేశించిన వరిరకాల విత్తనాలను రైతు వేదికలో అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతు పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.


## అమెరికా, ఇరాన్ మధ్య శాంతి

# ఒప్పందం..!

- అయినా పలు రకాల అనుమానాలు చక్కర్లు
- ఇరాన్‌కు 300 మిలియన్ డాలర్ల పరిహారం అంటూ వార్తలు
- అలాంటిదేమీ లేదని ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్
- అణ్వాయుధాలపై ఖచ్చితమైన ఒప్పందం కోసం పట్టు

న్యూయార్క్,జూన్16నీలగిరి వార్త

అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్ప ందం కుదిరినప్పటికీ ఇంకా అనుమా నాలు తొలగడం లేదు. అయితే అణ్వాయుధాలను కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించినట్లు సోమవారం డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇక తమ శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు 300 మిలియన్ల డాలర్ల ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ఈ మేరకు స్పంది ంచారు. ఇరాన్‌తో కుదిరే డీల్‌లో.. అణ్వస్త్రాలను డెవలప్ చేయబోమని ఆ దేశం అంగీకరించ నున్నట్లు ట్రంప్ చెప్పారు. ఇరాన్, అమెరికా మధ్య ఎంవోయూ కుదిరినట్లు వార్తలు వెలుబడుతున్న విషయం తెలిసిందే. జెనీవాలో శుక్రవారం అధికారికంగా రెండు దేశాల మధ్య సంతకాలు జరిగే అవకాశం ఉన్నది.



...మిగతా 2 లో...

# బి ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు పండగ వాతావరణం లో నిర్వహించాలి


దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం సాయి శివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి హాజరు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జగదీష్ రెడ్డి, మాజీ మంత్రి, మావత్ రవీంద్ర కుమార్,మాజీ మాట్లాడుతూబీహార్ ఎన్నికల కమిషన్ తీరుపై అనుమానం ఉంది. తేజస్వి యాదవ్ గెలుస్తాడని సర్వే లు చెప్పిన బిజెపి ఎలా గెలిచింది .దేవరకొండలో బీఆర్ఎస్‌కు ప్రజా మద్దతు ఉంది కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు. ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే దేవరకొండలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది లక్ష మంది చంద్రబాబులు, లక్ష మంది మోదీలు కలిస్తే వచ్చే హైబ్రిడ్ ముఖ్యమంత్రి రేవంత్ ప్రీ-మ్యాపింగ్ ప్రక్రియను అధికారుల గదుల్లో కూర్చొని నిర్వహించారు. అధికారులే వినట్లేదని తన స్వభావాన్ని బయటపెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి ఇద్దరూ డ్రామా ఆడుతూ తిట్టుకుంటున్నారు .డ్రామాలో భాగంగానే మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు రాకుండా చేశారు .కేసీఆర్ ఇచ్చిన కరెంట్‌ను కూడా సక్రమంగా ఇవ్వలేకపోతున్నారు . రోడ్లకు తట్టెడు మట్టి కూడా పోయలేదు ప్రభుత్వం



ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు టి వి ఎన్ రెడ్డి, కిషన్ నాయక్, బిల్యా నాయక్, రమేష్ నాయక్ , బొడ్డు గోపాల్, గాజుల ఆంజనేయులు, వివిధ మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# మా బీద కుటుంబాన్ని ఆదుకోవాలి



Citizen Copy

GOVERNMENT OF TELANGANA

Vikarabad District Prajavani Acknowledgment

| | | | |
|---|---|---|---|
| Grievance ID: | DVIKB08062600078 | Grievance Date: | 08-JUN-2026 |
| Citizen Name: | Syed sulthan | Mobile No.: | 9063535520 |
| Gist of Grievance: | Requesting to take action | | |

Your Grievance has been forwarded to the **Mandal Revenue Office Vikarabad** for resolution. Kindly note the Grievance ID for further reference.

This is a system-generated receipt. No signature required

*"You can track the status using the above grievance ID on the Prajavani portal (prajavani.cgg.gov.in)."*

**చింత చెట్టును తొలగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాని**

**వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామంలోని భూమి సర్వే నంబర్ 103 సివిల్ కోర్టు కేసు నంబర్ 112 ఆఫ్ 2018**

**కోర్టు కేసులో కొనసాగుతున్న భూమిలోని చింతచెట్టును తొలగించడం చట్ట విరుద్ధం**

**పులుమద్ది గ్రామ నివాసి సయ్యద్ జాఫర్ కుమారుడు సయ్యద్ సుల్తాన్ కలెక్టర్ కు ఫిర్యాదు**




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామంలోని భూమి సర్వే నంబర్ 103 సివిల్ కోర్టు కేసు ( ఐ.ఎ.నం.486 ఆఫ్ 2018, ఓ.ఎస్.నంబర్ 112 ఆఫ్ 2018 ) లో కొనసాగుతున్నదని పులుమద్ది గ్రామ నివాసి సయ్యద్ జాఫర్ కుమారుడు సయ్యద్ సుల్తాన్ తెలిపారు. ఆ భూమిలో గత 50 సంవత్సరాల క్రితం నుండి ఒక చింత చెట్టు ఆదాయ వనరులను సమకూర్చుతున్నదని ఆయన అన్నారు. మంగళవారం పులుమద్ది గ్రామ నివాసి సయ్యద్ జాఫర్ కుమారుడు సయ్యద్ సుల్తాన్ మీడియాతో మాట్లాడారు. మా తాతల కాలం నుండి ఉన్న ఆ చింత చెట్టు నుండి చింతచిగురు చింతకాయ చింత గింజలు విక్రయించగా వచ్చే డబ్బులు మా కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేదని ఆయన గుర్తు చేశారు. ఆదాయ వనరులను సమకూర్చే చింత చెట్టును దౌర్జన్యంగా అక్రమంగా చట్టాన్ని ఉల్లంఘించి కూకటివేళ్ళతో సహా పూర్తిగా పెకిలించి తొలగించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పూత కాయ కాచే చింత చెట్టును తొలగించిన విషయాన్ని 2026 జూన్ 2 మంగళవారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామన్నారు. 2026 జూన్ 3 బుధవారం వికారాబాద్ మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశామని ఆయన పేర్కొన్నారు. 2026 జూన్ 8 సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని ఆయన వివరించారు. ఇప్పటివరకు అటవీశాఖ అధికారులు సివిల్ కోర్టు కేసులో కొనసాగుతున్న భూమిలో ఉన్న చింత చెట్టును తొలగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# భవిష్యత్తు తరాల కోసం నీటిపై విద్యార్థులకు అవగాహన

దేవరకొండ నీలగిరి వార్త

జల శక్తి కార్యక్రమంలోభూమి, నీరు, చెట్టును మనం రక్షిస్తే భవిష్యత్తులో అవి మానను కాపాడుతాయి అని నల్గొండ డి ఆర్ డి ఏ పీడీ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జలశక్తి అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఆర్ డి ఏ పి డి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు... ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని నీటిని పొదుపు చేయాలనీ కోరారు...నీటి సంరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు చేరిపల్లి శ్రీనివాసులు, ఎంపీడీఓ డానియల్ , మున్సిపాల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి ఎంపీవో సాగర్, ఏపీఓ బాలకృష్ణ, టి ఏ జహీరోద్దీన్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..






# గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి:

గొర్రె కాపరులకు గుర్తింపు కార్డు పెన్షన్ మంజూరు చేయాలి

గొంగడి పరిశ్రమను పునరుద్ధరించి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేసిన...

కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గుండె వెంకటేష్ కురుమ

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 16:**

రాష్ట్రంలోని గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కురుమ యువ చైతన్య సమితి (ఖజా) రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో గొర్రెల మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ శ్రీమతి సరిత తిరుపతయ్య కురుమకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరుల సంక్షేమం కోసం ఏడు ప్రధాన డిమాండ్లను ప్రతిపాదించారు. రాష్ట్రంలోని గొర్రెల కాపరులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ భూములు మరియు అటవీ ప్రాంతాల్లో మేత మేపుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే గొర్రెల కాపరులకు గుర్తింపు కార్డులు జారీ చేసి, 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కురుమల పిల్లల విద్య, సామాజిక, ఆర్థిక మరియు నైపుణ్యాభివృద్ధి కోసం దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనాన్ని కేటాయించాలని కోరారు. గొర్రెల కాపరులు ఉత్పత్తి చేసే మాంసం విక్రయానికి తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక



విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, గొర్రెల పెంపకంలో వచ్చే వ్యాధులు, సమస్యల నివారణకు పరిశోధన కేంద్రాలు స్థాపించాలని సూచించారు. అదేవిధంగా సాంప్రదాయ గొంగడి పరిశ్రమను పునరుద్ధరించి కురుమల జీవనోపాధికి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు అదే కృష్ణ కురుమ, సలహాదారు చేగురు కుమార్ కురుమ, ప్రధాన కార్యదర్శి గౌడరాజు కురుమ, ఉపాధ్యక్షులు కొల్లు రమేష్ కురుమ, కొత్తూరు చంద్రమౌళి కురుమ, కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, కార్యదర్శులు మందుల సైదులు కురుమ, రావుల ఐలయ్య కురుమ (ఉప్పల్), మోటే రవి కురుమ, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కాల్నే మల్లేశం కురుమ, ప్రధాన కార్యదర్శి మందుల విద్యాసాగర్ కురుమ, ఉపాధ్యక్షులు బండారు శ్రీశైలం కురుమ, ఎం. నరేష్ కురుమ, కుండే మహేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా శ్రీ సరస్వతి విద్యాలయం పునఃప్రారంభం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యాలయం పునఃప్రారంభ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల కమిటీ అధ్యక్షులు నీలా హరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, మున్సిపల్ చైర్మన్ శైలజ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, శ్రీ సరస్వతి విద్యాలయం కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా, సంస్కారవంతమైన పౌరులను తీర్చిదిద్దే నిలయమని ప్రశంసించారు. హిందూ ధర్మం మరియు విలువలను పెంపొందించే దిశగా ఈ పాఠశాల చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు: పోలిశెట్టి వెంకటేశ్వర్లు,?సెక్రటరీ / కరస్పాండెంట్: దామెర మురళి,?సహ కార్యదర్శి: పులిజాల రాజు,?కోశాధికారి: తిరందాసు జగదీష్,?కమిటీ సభ్యులు: సురభి కృష్ణమూర్తి, గౌరోజు బ్రహ్మచారి, దాసపత్రి రాము, ఈటూరి రజినీకాంత్, నేతాల వెంకటేష్, ?మహిళా సభ్యురాలు: వనం సుజాత, చెరిపల్లి జయలక్ష్మి పాఠశాల కమిటీ బాధ్యులు మరియు సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలో 2026 విద్యా సంవత్సరంలో కొత్తగా చేరిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బేటీ బచావో బేటీ పడావో, మహిళల చట్టాల పైన అవగాహన

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 16,**

**నీలగిరి వార్తా**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఘనపూర్ మండలం, ధర్మరావుపేట గ్రామంలో మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి మల్లీ శ్వరి సూచనల మేరకు బేటీ బచావో బేటీ పడావో అవగాహన, మరియు అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సూపర్వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది ప్రతి బిడ్డకు ప్రాథమిక హక్కు అని, బాలురు -- బాలికలు అనే తేడా లేకుండా ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందేలా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. బాలికల విద్య కుటుంబాభివృద్ధికి, సమాజ పురోగతికి బలమైన పునాది అని పేర్కొన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఇంచార్జి మిషన్ కోఆర్డినేటర్ క్రిష్ణ మాట్లాడుతూ మహిళల సాధికారత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్యాభివృద్ధి మరియు మహిళల భద్రత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్ర మాలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకొని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. అలాగే మహిళలు మరియు బాలికల కోసం అందుబాటులో ఉన్న 181 మహిళా హెల్ప్‌లైన్, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 112 అత్యవసర సేవలు మరియు 14567 సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్‌లిలి సేవలను అవసరమైన సందర్భాల్లో వినియోగించుకోవాలని తెలిపారు. జెండర్ స్పెషలిస్ట్ అనూష కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు, బాలికల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా లిబేటీ బచావో బేటీ పడావోలి వంటి పథకం బాలికల విద్య,




భద్రత మరియు ఆర్థిక భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. కుటుంబాల్లో బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు సూపర్వైజర్ లక్ష్మి అమ్మ మాట -- అంగన్వాడి బాట కార్యక్రమం ద్వారా మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది క్రిష్ణ, అనూష, సురేష్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గట్టుప్పల్--పుట్టపాక రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలి: మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 16:**

గట్టుప్పల్ నుంచి పుట్టపాక వరకు ఉన్న పంచాయతీరాజ్ రహదారిని ఆర్అండ్‌బీ శాఖ పరిధిలోకి తీసుకువచ్చి డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గట్టుప్పల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గట్టుప్పల్, చండూరు మండల కేంద్రాల నుంచి పోచంపల్లి, హైదరాబాద్ కు వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారం, ఉద్యోగ అవసరాల కోసం వెళ్లే వేలాది మంది ప్రయాణికులు ఈ మార్గాన్నే వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రహదారి సింగిల్‌గా ఉండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసి రహదారిని విస్తరించి డబుల్ రోడ్డుగా మార్చాలని, తద్వారా ప్రయాణికులకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి ఆంజయ్య, పున్న కిషోర్, భావండ్ల శ్రీనివాస్, పున్న ఆనంద్, నారని జగన్, జూలూరి పురుషోత్తం, చెరుపల్లి నగేష్, కొడగాని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద, అనాథ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య -- 10 ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**నీలగిరి వార్తా**

మణుగూరు మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యా పథకం కింద చదువుకుంటున్న విద్యార్థులలో ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసి ఉత్తీర్ణులైన వారి స్థానంలో కొత్త విద్యార్థుల చేరికకు అవకాశం కల్పిస్తున్నట్లు సామాజిక కార్యకర్త కర్నె రవి తెలిపారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 10 ఉచిత సీట్ల భర్తీకి అర్హులైన నిరుపేద, అనాథ మరియు వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. మణుగూరు మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం 79 మంది విద్యార్థులు ఈ ఉచిత విద్యా పథకం ద్వారా నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతి పూర్తి చేసి బయటకు వెళ్లే విద్యార్థుల స్థానాల్లో కొత్త అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసే విధానం అమలులో ఉంది. అర్హులెవరు? అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు ఒంటరి తల్లి లేదా తండ్రి సంరక్షణలో ఉన్న విద్యార్థులు దివ్యాంగుల పిల్లలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు విధానం అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లిఖితపూర్వక దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జతచేసి మణుగూరు మండల విద్యాశాఖాధికారి (వీజూ) కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుంది. అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హత, ఆర్థిక పరిస్థితి మరియు నిబంధనల ప్రకారం విద్యార్థులను ఎంపిక చేస్తారు. సామాజిక కార్యకర్త కర్నె రవి పిలుపు "ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క బాలుడు లేదా బాలిక కూడా విద్యకు దూరం కాకూడదు. ప్రైవేట్ పాఠశాలల్లో లభించే ఈ ఉచిత విద్యా అవకాశం పేద విద్యార్థుల జీవితాలను మార్చగలదు. ముఖ్యంగా తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు, అత్యంత నిరుపేద కుటుంబాల విద్యార్థులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి. మీ పరిసర ప్రాంతాల్లో చదువుకు ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో విద్య కొనసాగించలేని పిల్లలు ఉంటే, వారికి ఈ సమాచారం చేరవేసి వీజూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేలా సహాయం చేయండి. సమాజంలో ప్రతి చిన్నారికి విద్య అందించడం మనందరి బాధ్యత" అని కర్నె రవి పేర్కొన్నారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

మణుగూరు మండల ప్రజలు ఈ సమాచారాన్ని విస్తృతంగా పంచుకోవాలని, అర్హులైన నిరుపేద మరియు అనాథ పిల్లలకు ఈ అవకాశాన్ని అందించేందుకు సహకరించాలని కోరారు. ఆలస్యం చేయకుండా దరఖాస్తులు సమర్పించి ఉచిత విద్యా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల సమర్పణ స్థలం: మండల విద్యాశాఖాధికారి (MEO) కార్యాలయం, మణుగూరు.

**గమనిక:**




దరఖాస్తుదారులు ఆదాయ ధ్రువీకరణ పత్రం, అనాథ ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే), ఆధార్ కార్డు, విద్యార్థి చదువు ధ్రువీకరణ పత్రం మరియు ఇతర సంబంధిత పత్రాలను జతచేసి దరఖాస్తు సమర్పించవలెను.



# రాష్ట్రవ్యాప్తంగా ఈగిల్ ఫోర్స్ దాడులు

గోవా నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా

19మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

14మందికి గంజాయి పాజిటివ్‌గా గుర్తింపు

**హైదరాబాద్,జూన్16నీలగిరి వార్తా**

తెలంగాణలోని వివిధ కమిషనరేట్ల పరిధిలో గంజాయి, డ్రగ్స్ వినియోగంపై భారీగా ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో మంగళవారం ఈగల్ ఫోర్స్ పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా 19 మందిని ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 14 మందికి గంజాయి పాజిటివ్, మరో వ్యక్తికి గంజాయితోపాటు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పట్టుబడిన వారందరూ డ్రగ్స్ వినియోగించినట్లు విచారణలో అంగీకరించారని ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. వీరందరిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలించామని పేర్కొంది. వీరి తల్లిదండ్రులకు సమాచారం అందించామని తెలిపింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఈగల్ ఫోర్స్ ఈ దాడులు చేసింది. ఈగల్ మేని కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించింది. వాటిని బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు కనుక్కొంది. సినీ పరిశ్రమలోని పలువురికి వీటిని విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సాంకేతిక విశ్లేషణ ద్వారా మొత్తం 44 మంది వినియోగదారులను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. డ్రగ్స్ వినియోగదారులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతోపాటు గోవాలో ఉన్నట్లు విచారణలో బహిర్గతమైందని ఈగల్ టీం తెలిపింది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిల ఖాతాలకు రూ.3.13 లక్షలకుపైగా నగదు బదిలీ అయినట్లు గుర్తించింది. 2019లో వీరిద్దరు ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయినట్లు ఈగల్ టీం వెల్లడించింది.

# అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం చేపించిన సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్తా , జూన్ 16:**

మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు మంగళవారం గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాలలోకి పిల్లలను పంపించి బాల్యాన్ని రూపుదిద్దుకోవాలని సూచించారు. ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని దీనిని వినియోగించుకో కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కీర్తన, అనిల్, రజిత, పద్మ ,సంపత్, అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, ఆయాలు సునీత, లింగమ్మ , గ్రామస్తులు మేకల రాజయ్య, వంగల సుధాకర్,అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి...




## - రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి

పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త

సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖ లు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ జిల్లా అధికారులకు నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, కొప్పుల వెంకటరెడ్డి, డిసిపి రాంరెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని అన్నారు. ప్రతి భారతీయ పౌరుడికి ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని పొందే హక్కును సెక్షన్-3 కల్పిస్తుందని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబాలకు ఆర్టీఐ దరఖాస్తులపై ఎటువంటి ఫీజు అవసరం లేదని తెలిపారు. సమాచారాన్ని అందించేందుకు అయ్యే ఖర్చు ఎంత అనేది ప్రజా సమాచార అధికారులు ముందుగానే దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలని, గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 30 రోజుల్లో సమాచారం అందక పోతే సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సమాచారం ఇవ్వకపోవడం వల్ల దరఖాస్తు దారునికి నష్టం సంభవిస్తే పరిహారం కోరే అవకాశం కూడా చట్టంలో ఉందని వివరించారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో అవసరమైతే మూడో పక్ష సమాచారాన్ని కూడా వెల్లడించవచ్చని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పీ లేట్ అథారిటీ, రెండో అప్పీలేట్ అథారిటీ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఆర్టీఐ చట్టంలో ని సెక్షన్-2లో నిర్వచనాలు, సెక్షన్-3లో సమాచార హక్కు, సెక్షన్-4లో స్వచ్ఛంద సమా చార ప్రకటన, సెక్షన్-5 లో పీఐఓల నియామకం, సెక్షన్ -6లో దరఖాస్తు విధానం, సెక్ష న్-7లో సమాచారాన్ని అందిం చే విధానం, సెక్షన్-8లో మినహాయింపు సమాచారం, సెక్షన్-9లో కాపీరైట్ పరిరక్షణ, సెక్షన్-10లో సమాచార విభజన, సెక్షన్-11లో మూడో పక్ష సమాచారం, సెక్షన్-18లో ఫిర్యాదుల విచారణ, సెక్షన్- 19లో అప్పీలు, సెక్షన్-20లో జరిమానాలు, సెక్షన్-22లో చట్టానికి ప్రాధాన్యం, సెక్షన్ -24లో మినహాయింపు పొంది న సంస్థలు, సెక్షన్-25లో వార్షిక నివేదిక, సెక్షన్-26లో అవగాహన కార్యక్రమాలు, సెక్షన్-27, 28లలో నియమా ల రూపకల్పన వంటి అంశాల పై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి అధికారి ఆర్టీఐ చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని, అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని ప్రధాన సమాచార కమిషనర్ స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సూచించిన మార్గదర్శకాలను జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశిం చారు. ఆర్టీఐ చట్టం అమలు లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు పారదర్శ కంగా సేవలు అందించాలని సూచించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన 570 మందికి పైగా ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలే ట్ అథారిటీలు ఈ కార్యక్రమం లో పాల్గొనడం సంతోషకరమ ని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అధికారు లు చట్టంపై మరింత అవగా హన పెంపొందించుకుని, దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో రెవి న్యూ డివిజనల్ అధికారులు గంగయ్య, సురేష్ జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సార్ మూడు రోజులే వస్తాడు!

## రామగుండం తహసిల్దార్ కార్యాలయంలో పరిస్థితి
## విద్యార్థులకు, ఇందిరమ్మ లబ్ధిదారులకు, రైతులకు ఇబ్బంది.
## స్థానిక ఎమ్మెల్యే చొరవ అవసరం.

నీలగిరి వార్త




రామగుండం తహసిల్దార్ కార్యాలయంలోని పై స్థాయి అధికారి రామగుండం ఎమ్మార్వో కార్యాలయానికి వారంలో మూడు రోజులు మాత్రమే కార్యాలానికి వస్తారని విద్యార్థులు, రైతులు, అనుకుంటున్నారు. ఎమ్మార్వో కార్యాలయానికి వారానికి మూడు రోజులు మాత్రమే రావడం తో, ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం అవుతున్నాయని, కార్యాలయంలో పనులు సంధించిపోతున్నాయని స్థానిక ప్రజలు అంటున్నారు.

### విద్యార్థులకు తప్పని తిప్పలు.

విద్యార్థులకు కళాశాల ప్రారంభమైన సమయంలో విద్యార్థులు తప్పనిసరిగా కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాల అడ్మిషన్ సమయంలో ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి. విద్యార్థులు మండల కార్యాలయానికి నిత్యము తిరుగుతూనే ఉన్నారు. తహసిల్దార్ కార్యాలయనికి పై స్థాయిఅధికారి వారానికి మూడు రోజులు మాత్రమే కార్యారానికి రావడంతో ధ్రువీకరణ పత్రాలు అందజేయడంలో ఆలస్యం అవుతుందని విద్యార్థులు అంటున్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆవేదన.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారిది ఇదే పరిస్థితి ఇద్దరమ్మా ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ప్రతిరోజు మండల కార్యాలయం చుట్టూ తిరుగుతూ వారి యొక్క సమయాన్ని వృధా చేసుకుంటున్నామని ఇందిరమ్మ లబ్ధిదారులు అంటున్నారు. తాసిల్దార్ కార్యాలయానికి వారానికి మూడు రోజులు మాత్రమే సార్ రావడంతో ఇక్కడి పనులన్నీ ఆగిపోతున్నాయని ఇందిరమ్మ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామగుండం ఎమ్మార్వో కార్యాలయానికి తెల్ల రేషన్ కార్డుదారులు, రైతులు, ఇతర అవసరాల కోసం వచ్చే స్థానిక ప్రజలు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రతి రోజు తిరుగుతూ పై స్థాయి అధికారి మూడు రోజులకోసారి మాత్రమే రావడం వల్ల ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం అవుతున్నాయని, అంతేకాకుండా దూర ప్రాంతం నుంచి వచ్చే వారికి ఆర్థిక భారంతో పాటు సమయం వృధా అవుతుందని స్థానిక ప్రజలు అంటున్నారు. రామగుండం కార్పొరేషన్ కార్పొరేటర్లు సైతం నిత్యం కార్యాలయం చుట్టూ తిరగవలసిన పరిస్థితి వస్తుందని కార్పొరేటర్ సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### స్థానిక ఎమ్మెల్యే చొరవ అవసరం.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్



రాజ్ ఠాకూర్ రామగుండం మండల కార్యా లయం పై స్థాయి అధికారి పై చొరవ తీసుకొని ప్రతిరోజు కార్యాలయానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు అనుకుంటున్నారు.

### కార్యాలానికి ప్రతిరోజు తప్పనిసరిగా రావాలి.

రామగుండం తాహసిల్దార్ కార్యాలయంకి పై స్థాయి అధికారి తప్పనిసరిగా పని దినాల్లో కార్యాలయానికి వచ్చి ప్రజలకు సేవలు అందించాలని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర నాయకులు కవ్వంపల్లి సతీష్ అన్నారు. తాహసిల్దార్ కార్యాలయం పై స్థాయి అధికారి వారానికి మూడు రోజులు రావడంతో విద్యార్థులు, ఇందిరమ్మ లబ్ధిదారులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతు

# ప్రైవేట్ స్కూల్స్ కాలేజ్ , బస్సుల్లో పిల్లల ప్రాణాలతో చెలగాటం...?

## ఏజెన్సీ పరిధిలోని స్కూల్స్, కాలేజ్ బస్సులలో ప్రమాదా ఘటంకాలు ప్రత్యేక తనిఖీలకు డిమాండ్...!!!
## ఓవర్‌లోడ్ బస్సులపై కఠిన చర్యలు తీసుకోవాలి: కర్నె బాబురావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిదినీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులు నిబంధనలను బేఖాతరు చేస్తూ పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడం వల్ల చిన్నారుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని సామాజిక సేవకులు కర్నె బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు.మంగళవారం భద్రాచలం యూనిట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫారూఖ్‌కు వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు , కాలేజ్ బస్సుల్లో కనీస భద్రతా ప్రమాణాలు కూడా పాటించడం లేదని ఆరోపించారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు వంటి తప్పనిసరి సౌకర్యాలు లేకుండానే బస్సులు రోడ్లపై తిరుగుతున్నాయని పేర్కొ న్నారు. అదేవిధంగా కొందరు డ్రైవర్లు సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, అనుభవం లేని వ్యక్తులను డ్రైవర్లుగా నియ మించడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందన్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్, కాలేజీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని అధికారులను కోరారు.ఓవర్‌లోడ్‌కు పాల్పడే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడఫాం, చట్టబద్ధమైన వేతనాలు, అవసరమైన శిక్షణ అందించాలని డిమాండ్ చేశారు.“రేపటి తరం భవిష్యత్తు బస్సుల నిర్లక్ష్యానికి బలికా కూడదు. అధికారులు వెంటనే స్పందించి విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కఠిన చర్యలు చేపట్టాలి” అని కర్నె బాబురావు విజ్ఞప్తి చేశారు.



# తెలంగాణ ఉద్యమకారుల వేదికలో తాండూర్‌కు మరో గౌరవం

## రాష్ట్ర స్థాయి కీలక పదవుల్లో మాసాడి శ్రీరాములు,బోడ సతీష్..
## ఉద్యమకారుల హక్కుల సాధనే లక్ష్యమని రాష్ట్ర నాయకత్వం స్పష్టం






తాండూర్:నీలగిరి వార్త

తెలంగాణ ఉద్యమకారుల వేదిక (టీయూవీ) రాష్ట్ర కమిటీలో తాండూర్ మండలానికి చెందిన ఇద్దరు మలి దశ తెలంగాణ ఉద్యమకారులకు కీలక రాష్ట్ర స్థాయి పదవులు లభించాయి. ఉద్యమ స్ఫూర్తితో సేవలందించిన వారి కృషిని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ నియామకాలు చేపట్టింది.బోయపల్లి గ్రామానికి చెందిన మసాడి శ్రీరాములు ను ఉద్యోగ--ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు.అలాగే మాధారం గ్రామానికి చెందిన బోడ సతీష్ తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ అధికారిక నియామక పత్రాలను అందజేశారు.ఈ నియామక పత్రాలను సంస్థ వ్యవస్థాపక చైర్మన్ నరాల సత్యనారాయణ, వ్యవస్థాపక వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గోగర్ల రాజేశంల సంతకాలతో జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయించే వరకు రాజీలేని పోరాటం కొనసాగించాలని నూతనంగా నియమితులైన నాయకులకు సూచించింది. ఉద్యమకారుల సంక్షేమం, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం టీయూవీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొంది.నూతనంగా బాధ్యతలు చేపట్టిన మసాడి శ్రీరాములు మరియు బోడ సతీష్ మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం ప్రకటించిన హామీల అమలు, నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ నియామకాలతో తాండూర్ మండలానికి చెందిన ఉద్యమకారులకు రాష్ట్ర స్థాయిలో మరింత గుర్తింపు లభించిందని, స్థానిక ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట

నీలగిరి వార్త



GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT:: HYDERABAD

From,
The Spl. Commissioner,
Information & Public Relations Dept.,
A.C. Guards, Hyderabad.

To,
The Managing Director,
TGSRTC,
Hyderabad.

Letter No. 001218/MR/2026, date: 15.06.2026.

Sir,

Sub:- I&PR Dept., Media Relations Section Issue of State and District Journalists bus passes Reg.

Ref:- 1. This office letter no. 001218/MR/2026, dt. 10.06.2026.
2. This office letter no. 003491/MR/2024, dt. 29.05.2026.

***

I am to inform that the accreditation cards for the years 2026-2028 are issued to the working journalists at state and district level. The issuing of further cards is still in process.

Hence you are requested to..

i) Arrange facility to all the newly accredited working journalists for applying online in the TGSRTC web portal and issue the TGRTC concessional bus passes for the years 2026-2028 i.e. from 17.06.2026 to 30.04.2028.

ii) Further to the working journalists who have not received the new accreditation cards, extend the validity period of the existing state and district journalists bus passes for (14) days i.e., from 17.06.2026 upto 30.06.2026 without insisting for validity period on the accreditation cards.

Yours Faithfully
Sd/- G. Mukunda Reddy,
Spl. Commissioner

Copy to
The Chairman, Media Academy of Telangana State.
The Regional Joint Director, Multi Zone-I & Multi Zone-II.
All the DPRO's in the State for information and necessary action.

//f.b.o//

Addl. Director (FAC)

**జర్నలిస్ట్ బస్ పాసుల గడువు ఈ నెల 30వరకు పొడిగింపు**



జూన్ 16

అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం టీచర్ విజయలక్ష్మి నిర్వహించారు రెండున్నర సంవత్సరాలు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడికి పంపించాలని తల్లులను కోరారు ఆటపాటల ద్వారా అంగన్వాడి విద్య పోషకాహారం అందిస్తామని తెలిపారు ప్రతినెల పిల్లల ఎత్తు బరువు తీస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టీచర్ విజయలక్ష్మి ఆయా పద్మ తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# నాగర్‌కర్నూల్‌లో యూరియా పంపిణీ కేంద్రాలపై కలెక్టర్, ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి:నీలగిరి వార్త

యూరియా పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రంలో యూరియా నిల్వల పరిశీలన రైతుల అవసరాలకు అనుగుణంగా తగిన నిల్వలు ఉంచాలని సూచన యూరియా కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం నానో యూరియా, నానో డీఏపీ లభ్యతపై అధికారులు వివరణ పీఏసీఎస్ కేంద్రంలో ఆన్‌లైన్ యూరియా పంపిణీ విధానంపై సమీక్ష ఆధార్, బయోమెట్రిక్ ధృవీకరణతో ఎరువుల విక్రయాల పరిశీలన పీఓఎస్ యంత్రాల ద్వారా పంపిణీ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్ స్టాక్ రిజిస్టర్లు, విక్రయాల నమోదులను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు ఎరువుల సరఫరా, విక్రయాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని ఆదేశం కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలపై హెచ్చరిక రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడమే ప్రభుత్వ లక్ష్యం ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల నిల్వలు, సరఫరాపై నిరంతర పర్యవేక్షణ రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ హామీ జిల్లాలో అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉంచే చర్యలు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచన రైతులకు ఇబ్బందులు లేకుండా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశం కలెక్టర్ వెంట జిల్లా స్థాయి అధికారులు, పీఏసీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# గిరిజనులకు ఇచ్చినా హామీలను విస్మరించినా ప్రభుత్వాలు.

**జువారి.రమేష్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయకార్యదర్శి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం వరంగల్ లోని తమ్మెర భవనంలో తెలంగాణ గిరిజన సమాఖ్య వరంగల్ జిల్లా 3వ మహాసభ జిల్లా అధ్యక్షులు బానోత్ విరునాయక్ నేతవాత్ లక్ష్మిఅధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు ముఖ్యాతిధులుగా గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి కార్యదర్శి జువారి రమేష్ సీపీఐ జిల్లా కార్యదర్శి ^ఖ బాషమియా పాల్గొన్నారు గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలో సీపీఐ జిల్లా కార్యదర్శి ప్రారంభోపన్యాసం చేశారు గిరిజనుల ఇచ్చినా హామీలను నెరవేర్చడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయని అన్నారు గిరిజన హక్కుల కోసం నిరంతర పోరాటం కోనసాగించాలని ఆయన పిలుపునిచ్చారుగిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి జువారి.రమేష్ ముఖ్యాతిధులుగా పాల్గొని మాట్లాడారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ గిరిజనులపై అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టాలని వారు అన్నారు కేంద్రంలో చీణూ ప్రభుత్వం ముచ్చటగా 3వ సారి అధికారం లో వచ్చి ఈశాన్య రాష్ట్రాలలో అల్లర్లు సృష్టించి అక్కడ ఉన్నటువంటి అడవి ఖనిజా సంపదను అభివృద్ధి పేరుతో కార్పోరేట్ శక్తులకు అప్పనంగా ధారాదత్తం చేస్తుందన్నారు అందులో భాగమే ఆపరేషన్ కాగర్ పేరుతో అమాయక ఆదివాసీ గిరిజనుల నక్షలైట్ల పెరుతో మరణకాండను సృష్టిశీచిందని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అటవీ భూములను బడా పెట్టుబడి దారులకు అప్పజెప్పి అడవుల్లో జీవించే ఆదివాసీ గిరిజనులకు ప్రకృతి సంపదమీద ఎలాంటి హక్కులు లేకుండా చేయడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకిచ్చినా చేవెళ్ల డిక్లరేషన్ అమలు పర్చాలని అన్నారు ప్రభుత్వం పెండింగులో ట్రైకర్ రుణాలను 216 కోట్లు విడుదల చేయాలని ప్రజాపాలనలో భాగంగా రాజీవ్




యూవ వికాసం పేరుతో తీసుకొచ్చినా పథకాన్ని అమలు పర్చి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధి ని చాటుకోవాలని వారు అన్నారు లేని పక్షంలో గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ మహాసభలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి లావుడ్యా దశ్రు నాయాక్ నివేదికను సమర్పిశీచినారు గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం జరిగిందని తెలిపారు అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది ని తెలిపారు గౌరవఅధ్యక్షులుగా బానోత్ విరునాయక్ అధ్యక్షులుగా నేతవాత్ బానుచందర్ ఉపాధ్యక్షులుగా యాకుబ్ గుగులోత్ నర్సింమా శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా లావుద్యా.దశ్రునాయాక్ సహాయకార్యదర్శులుగా మాలోత్ స్వామి నేతవాత్ లక్ష్మి బోడా. దేవికా కోశాధికారిగా బానోత్.సుమన్ తో పాటు 19 మందితో కమిటీని కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగిందని జువారి రమేష్ తెలిపారు.

# దాతల సహకారంతో రాజన్న ఆలయం వద్ద పేదలకు భక్తులకు అన్నదానం తో పాటు స్వీట్లు పంపిణీ







**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1893 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మందికి పేదలకు అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు స్వీట్ల పంపిణీ చేయడం జరిగిందని నేటి అన్నదాతలుగా అమెరికాలో పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారి బోడపట్ల లహరి ప్రియ పుట్టినరోజు సందర్భంగా ఇది అమ్మానాన్న బోడ పట్ల రమేష్ ఉమారాణి 100 మంది పేదల అన్నదానానికి విరాళం, చిన్నారి లక్కాకుల గ్రీష్మ పుట్టినరోజు సందర్భంగా ఇది అమ్మానాన్న హైదరాబాద్ వాస్తవ్యులు లక్కాకుల నాగ శిరీష రవికుమార్ , వెల్లుల్ల వాస్తవ్యులు నంబి మనోహర్ శర్మ శైలజ పెళ్లిరోజు సందర్భంగా తమ్ముడు మరదలు గారైన నంబి రాజేంద్ర శర్మ శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ డాక్టర్ బెజ్జంకి రవీందర్ నాగుల చంద్రశేఖర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ మఠం శివకుమార్ గొట్టం శ్రీనివాస్ మరియు గంప గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు, చిన్నారులకు రక్షణ కవచంగా భరోసా కేంద్రాలు







## బాధితులకు సత్వర న్యాయం అందించడంలో శాఖల సమన్వయం కీలకం

## ఒకే వేదికపై సమగ్ర సేవలందించడమే భరోసా కేంద్రాల లక్ష్యం : అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మహిళలు, చిన్నారులపై జరిగే హింస, వేధింపుల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం, రక్షణ, వైద్య సహాయం, కౌన్సెలింగ్, పునరావాస సేవలు సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి పేర్కొన్నారు.జిల్లా భరోసా కేంద్రంలో నిర్వహించిన భరోసా కన్వర్జెన్స్ సమావేశంలో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై నమోదవుతున్న కేసుల్లో వేగవంతమైన దర్యాప్తుతో పాటు బాధితులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, న్యాయ, కౌన్సెలింగ్, పునరావాస సేవల కల్పనలో పోలీసు శాఖతో పాటు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు ఒకే వేదికపై అన్ని రకాల సహాయ సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కేసుల పరిష్కారంలో ప్రతి శాఖ తన బాధ్యతలను సమయానుకూలంగా నిర్వర్తిస్తూ రిఫరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. బాధితులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే చోట అన్ని సౌకర్యాలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డీఎస్పీ మధుసూదన్, భరోసా కోఆర్డినేటర్ కవిత, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, సీడబ్ల్యూసీ, జేజేబీ సభ్యులు, డీఎల్ఎస్ఏ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా--శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎస్ఈఆర్పీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దర్యాప్తు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష

**నీలగిరి వార్త: పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జూన్ 16 :**

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై రామగుండం ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఐదుగురు వ్యక్తులను గోదావరిఖని ప్రిన్సిపల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకట్ సచిన్ రెడ్డి ఎదుట హాజరుపరిచారు.విచారణ అనంతరం నలుగురు వ్యక్తులకు మొత్తం రూ.45 వేల జరిమానా విధించారు. ఇందులో ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున, మరొకరికి రూ.15 వేల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. మరో వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష విధించగా, అతడిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు వెంట



ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదని, అతివేగంగా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదు- టేకుల శ్రావణ్

**హుజురాబాద్ రూరల్, జూన్ 16 నీలగిరి వార్త:**

ఈ విద్యా సంవత్సరం మొదలైన తరుణంలో ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేసినట్లయితే చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి టేకుల శ్రావణ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేసినట్లయితే ఊరుకోమని అదేవిధంగా పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు అధిక ధరలకు విక్రయించినట్లయితే భౌతిక దాడులకు సైతం దిగుతామని హెచ్చరించారు.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిద ండ్రులపై మోయలేని భారం వేస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలు బే ఖాతరు చేస్తూ వివిధ పాఠశాలలు నర్సరీ నుండి పదో తరగతి వరకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని



ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ప్రభుత్వం కూడా దృష్టి సారించారని ప్రభుత్వం నుండి సరైన ఫీజులు పట్టిక జీవో విడుదల అయ్యే వరకు వేచి ఉండాలని ఒకవేళ ప్రభుత్వ నియమ, నిబంధనలు ఉల్లంఘించి అధిక ఫీజులు వసూలు చేసినట్లయితే ఆయా పాఠశాలల వద్ద ఆందోళన మరియు నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. తల్లిదండ్రులు ఎవరు ఆందోళన చెంది పాఠశాల యాజమాన్యాలు చెప్పిన విధంగా ఫీజులు కట్టవద్దని అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయించవద్దని సూచించారు. ఒకవేళ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు తల్లిదండ్రులను బెదిరింపులకు గురిచేసి పార్టీ పుస్తకాల పేరిట మరియు ఫీజుల పేరిట అడ్మిషన్ ఫీజుల పేరిట డబ్బులు వసూలు చేసినట్లయితే జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కలుపుకొని పలు నిరసన కార్యక్రమాలు తెలుపుతామని హెచ్చరించారు,

# పాఠశాలల్లో సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలి- డీఈవో ప్రశాంత్ రెడ్డి

**హుజుర్షబాద్ రూరల్, జూన్ 16 నీలగిరి వార్త:**

బడిబాట షెడ్యూల్ ప్రకారము మంగళవారం హుజురాబాద్ లోని ప్రాధమిక ఉన్నత పాఠశాలలో అక్షర అభ్యాస కార్యక్రమములో గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి నరెడ్ల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని పాల్గొని,మాట్లాడారు. అక్షరాభ్యాసం అనేది కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదు, పిల్లల విద్యా జీవితానికి తొలిమెట్టు ఇది వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని ఆమె తెలిపారు. పాఠశాలకు ఏ అవసరం ఉన్నా మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తప్పకుండా సమకూర్చుతానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. జిల్లాలో నిన్న పండుగ వాతావరణం లో పాఠశాలలలో పునః ప్రారంభ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. మరి ఈరోజు అక్షరాభ్యాసము స్వీకరించిన పిల్లలు భవిష్యత్తులో మాకంటే మంచిగా ఉన్నత స్థానాలలో ఉండాలని ఆకాంక్షించారు. వారు హుజురాబాద్ వాస్తవ్యుడనని తెలుపుతూ ఇక్కడే స్థానిక శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేసినారని గుర్తు చేసుకున్నారు. మౌలిక వసతుల కల్పనలో మున్సిపల్ చైర్ పర్సన్ మా పాఠశాలలకు మీ సహాయ సహకారాలు ఉండాలని కోరారు. మండలంలోని పాఠశాలలో ఏవైనా అవసరాలు ఇబ్బందులు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. నూతనంగా పాఠశాలకు ఈరోజే విచ్చేసిన విద్యార్థులకు స్వయంగా అక్షర స్వీకారం చేయించి చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోయల్ కార్ భారతి, సొల్లు సునీత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డిఎం శోభారాణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోగుల రాధిక మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యాభిమానులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ హనుమాన్ దేవాలయానికి ధూపదీప నైవేద్య జీతం మంజూరు చేయాలి

## మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం అందజేసిన చిన్న ఉమ్మెంతల గ్రామస్తులు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

కొందుర్గు, జూన్ 16:రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చిన్న ఉమ్మెంతల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి (హనుమాన్) దేవాలయానికి ధూపదీప నైవేద్యాల నిర్వహణ కోసం జీతం మంజూరు చేయాలని గ్రామస్తులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు.ఈ సందర్భంగా గ్రామ నాయకుడు ఉమ్మెంతల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దేవాలయానికి ధూపదీప నైవేద్యాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా జీతం లేకపోవడంతో పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని తెలిపారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన దేవాదాయ శాఖ మంత్రికి సిఫార్సు లేఖ అందజేసినట్లు చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే సిఫార్సు లేఖతో మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రం సమర్పించగా, మంత్రి సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు కృష్ణారెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి, బ్రహ్మయ్య చారి, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బుధవారం రోజు కరెంటు ఉండని ప్రాంతాలు:

## ఏ ఈ మాధురి..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

మయూరి నగర్ 33 బై 11 కెవి ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మాధురి ఒక ప్రకటనలో ఆమె తెలియజేశారు.బుధవారం రోజు ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు గోకరాజు రోడ్డు ఆర్ఎల్ సిటీ రోడ్డు వరకు కరెంటు ఉండ దని తెలియజేశారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగున్నర వరకు లెవెన్ కె.వి బాలాజీ నగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ ఉండని ప్రాంతాలు బాలాజీ నగర్ వెంకట్రాయ నగర్ సిరి ఎంక్లేవ్ ఇందిరమ్మ కాలనీ నిజాంపేట్ ఏరియాలలో కరెంటు ఉండదని తమ సిబ్బందికి పొరం కలిగించకుండా వినియోగదారులు సహకరించాలని మాధురి విజ్ఞప్తి చేశారు.


# వీధి కుక్కల దాడితో లేగదూడల మృతి

## - రైతుకు తీవ్ర నష్టం

## ఫరూఖ్‌నగర్ మండలం గంటలవెల్లి గ్రామం దేవునిబండ తండాలో ఘటన

**నీలగిరి వార్త ప్రతినిదిషాద్ నగర్**

షాద్ నగర్ ,ఫరూఖ్‌నగర్ మండలం గంటలవెల్లి గ్రామంలోని దేవునిబండ తండాకు చెందిన ధరం సోత్ రాములు వారికి చెందిన రెండు లేగదూడలను సోమవారం రాత్రి వీధి కుక్కలు దాడి చేసి చంపిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికుల కథనం ప్రకారం, తండా సమీపంలో కోళ్ల ఫారాలు ఉండటంతో పెద్ద సంఖ్యలో వీధి కుక్కలు సంచరిస్తున్నాయని తెలిపారు. ఈ కుక్కలు తరచూ లేగదూడలు, నాటు కోళ్లు మరియు ఇతర పశువులపై దాడులు చేసి రైతులకు నష్టం కలిగిస్తున్నాయని వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. రైతుల పశుసంపదకు రక్షణ కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# మియాపూర్ మంగళ వారం మార్కెట్ ను యధావిధి గా నిర్వహించాలి..






## ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి..

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్, న్యూ కాలనీ శివాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్ వద్ద ప్రతి మంగళవారం నిర్వహించే మార్కెట్ స్ట్రీట్ వెండర్స్ ను అడ్డుకున్న సిఆర్పీఎఫ్, స్థానిక పోలీసులు, మార్కెట్ ప్రాంతానికి చేరుకుని సీఆర్పీఎఫ్ కేంద్ర అధికారులతో మాట్లాడి స్ట్రీట్ వెండర్స్ సమస్య పరిష్కరించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.మియాపూర్ డివిజన్, న్యూ కాలనీ శివాలయం వద్ద ఉన్న గ్రౌండ్ లో గత 20 సంవత్సరాలు గా ప్రతి మంగళవారం కురాగాయలు , పండ్లు, చిన్న వ్యాపారాలతో బ్రతుకుతున్న స్ట్రీట్ వెండర్స్ ను షాప్ పెట్టనీయకుండా సి.ఆర్.పీ.ఎఫ్ వారు, స్థానిక పోలీసులు అడ్డుకుంటున్నారని తెలియగా వెళ్లి స్ట్రీట్ వెండర్స్ మాట్లాడి సమస్యను తెలుసుకుని సీఆర్పీఎఫ్ కేంద్ర అధికారులతో మాట్లాడి ప్రతి మంగళవారం వారి వ్యాపారాలు అక్కడే జరుపుకునేలా చర్యలు తీసుకున్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి ఇదే ప్రాంతంలో ప్రతి మంగళవారం స్ట్రీట్ వెండర్స్ మార్కెట్ ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహించకుంటూ బ్రతుకుతున్నారని, వారు ప్రతి రోజు వేరే వేరే ప్రాంతాలలో మార్కెట్ ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారని,ఇక్కడ వ్యాపారాలు నిర్వహించే అందరూ పేదవారని వీళ్ళను అడ్డుకున్న వాళ్ళు మొన్న రేవంత్ రెడ్డి మీటింగ్ కు ఏ విధంగా అనుమతించారని ప్రశ్నించారు, సంబంధిత అధికారులతో మాట్లాడి ఇదే ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహించే విధంగా అనుమతులు ఇప్పించడం జరిగింది, ఈ విషయమై మార్కెట్ వ్యాపారులు ఎంపీ కి , రవికుమార్ యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బి ఎస్ ఎన్ కిషోర్ యాదవ్, మహేష్ యాదవ్, లక్ష్మణ్ ముదిరాజ్ , గణేష్ ముదిరాజ్ , పట్టాభిరామ్, పవన్, విజయేందర్, శ్రీనివాస్ ,రాము, బసవ శివ, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ , మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కాముకుల పోరాట ఫలితమే అమెరికా సామ్రాజ్యవాద ఓటమి

## ట్రంప్‌కు పట్టిన గతే మోదీ-షాలకు పడుతుంది

## ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహమ్మద్ నగర్ తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్లో ఎం సి పి ఐ యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశం అంగడి పుష్ప అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి గాదగోని రవి ఎం సి పి ఐ యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. అంతర్జాతీయంలో అమెరికా-ఇజ్రాయెల్ ఇరాన్‌పై చేసిన యుద్ధం అభాసుపాలైంది. యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఎం సి పి ఐ యు స్వాగతిస్తోంది. మోదీ విధానాల వల్ల భారత్ సామ్రాజ్యవాద అనుకూల దేశంగా ముద్రపడింది.హిట్లర్, ముసోలినీలాగే యుద్ధోన్మాదులకు ముగింపు తప్పదు. బిజెపి నియంతృత్వం, ఫాసిజం వైపు నెడుతోంది. సిబిఐ, ఈ డి, ఎన్నికల కమిషన్ దుర్వినియోగం అవుతున్నాయి. వరుసగా రెండో ఏడాది నీట్ పేపర్ లీకైంది. కేంద్ర విద్యా మంత్రి వెంటనే రాజీనామా చేయాలి, లేదా ప్రధాని తొలగించాలి. జైపూర్‌లో కాకురోచ్ జనతా పార్టీ నేత అభిజిత్‌పై మతోన్మాద మూక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోంది. కాంట్రాక్టు విధానంతో లాభాపేక్ష పాలన సాగుతోంది.హైదరాబాద్‌ను తెలంగాణ సమాజానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,రానున్న కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలకు ఎం సి పి ఐ యు శ్రేణులు సిద్ధం కావాలని గాదగోని రవి పిలుపునిచ్చారు.సమావేశం పాల్గొన్న నాయకులు వనం సుధాకర్, మైదంశెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, కర్ర దానయ్య, తాండ్ర కళావతి, పి. బాగ్యమ్మ, పల్లె మురళి, యల్. రాజు, డి. మధుసూదన్, యం.వై. కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# సమిష్టి కృషితో కొనసాగుతున్న సమ్మె

## - యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి

**పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త**

అందరి సహకారంతో మార్బుల్, టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ విజయవంతంగా కొనసాగుతోందని యూనియ న్ అధ్యక్షులు కల్కేపల్లి రవి తెలిపారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడుతూ ఈనెల 10న ప్రారంభమై 20 వరకు కొనసాగనున్న బంద్‌ను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామన్నారు. బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా బంద్ కు సహకరిస్తున్న మేస్త్రీలు, ఇంటి యజమానులు, బిల్డర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపా రు. ఇదే స్ఫూర్తితో రాబోయే మరో 4 రోజుల పాటు అందరూ సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్ళేపల్లి మోహన్, తిరుమల్, గడ్డం మధు, రవీందర్ రావు, పప్పు,రాజేష్, లోకేష్, రమేష్, శ్రీనివాస్, సదయ్య, రవీందర్, శ్రీశైలం, మనీష్, సురేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# వయోవృద్ధులపై వేధింపుల నివారణకు పూనుకోవాలి

## గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 16 నీలగిరి వార్త**

ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా వృద్ధాశ్రమం ని సందర్శించిన గవర్నమెంట్ ప్లిడర్ బోట్ల సుధాకర్ మాట్లాడుతూ... పెద్దవారు కుటుంబాలకు పునాదుల్లాంటి వారని వారిని గౌరవించుకోవడం, వారిని వేధింపుల నుండి కాపాడడం అందరి బాధ్యత అని అన్నారు. ప్రపంచ వయోవృద్ధులపై వేధింపుల వ్యతిరేక దినోత్సవం సంధర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వారి బాగోగులు అడిగితెలుసుకున్నారు. వయోవృద్ధుల సంక్షేమంకోసం కఠిన చట్టాలు ఉన్నాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భూక్యా రమేష్ నాయక్, వయోవృద్ధులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి పూర్ గ్రామంలో తాళం వేసిన ఇంటిలో చోరీ

## --తనిఖీలు చేపట్టిన పోలీసులు

**చొప్పదండి ని.వ గంగాధర మండలం జూన్ 16నీలగిరి వార్త**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామంలో తాళం వేసిన ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. గంగాధర ఎస్ ఐ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం తేది 12/06/2026 రోజున మధ్యాహ్నం 02:00 గంటలకు పిర్యాదుదారుడు ఐన సుంకనపల్లి రమేష్ తన భార్యతో కలిసి వారి మామయ్య ఆరోగ్యం బాగా లేక ఆసుపత్రిలో ఉంటే చూడడానికి హైదరాబాద్ వెళ్లడం జరిగిందని 3 రోజుల తరువాత తిరిగి సోమవారం రాత్రి అనగా 15/06/2026 రాత్రి 11:30 గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి యొక్క తాళం పగులగొట్టి తలుపులు దగ్గరవేసి ఉండగా పిర్యాదుదారుడు ఇంట్లోకి వెళ్ళి చూడగా ఇంట్లో ఉన్న బీరువాను పగులగొట్టి అందులో భద్రపరిచిన సుమారు 13.75 తులాల బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ సంఘటనపై సమాచారం అందిన వెంటనే చొప్పదండీ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,ఎస్ ఐ వంశీకృష్ణ,డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.క్లూస్ టీమ్ సహాయంతో సంఘటన స్థలంలో వేలిముద్రలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.



# ఖని మున్సిపల్ కార్యాలయంలో యాంటీ నార్కోటిక్స్ వింగ్ ఆకస్మిక తనిఖీలు

**నీలగిరి వార్త , గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని-1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మున్సిపల్ కార్యాలయం, పార్కింగ్ ప్రాంతంలో గోదావరిఖని-1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి,అఫ్జాలోద్దిన్ ,ఎస్ ఐ మనమరియు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మత్తు పదార్థాల్ల పోలీసులు తెలిపారు. ప్రజలు మత్తు పదార్థాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని కోరారు.

# కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన 24 గంటల్లోనే స్పందన..

## పార్కు స్థలాల పరిశీలన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలంఐ.పంగిడి గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జనసేన పార్టీ వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జనసేన నాయకుడు డిఎస్ఎల్ ప్రసాద్ సోమవారం రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్‌లో జరిగిన 'పి జి ఆర్ ఎస్' (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కి ఐ.పంగిడి గ్రామ అభివృద్ధిపై వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన అధికారులు మంగళవారం డిఎల్‌పిఓ మరియు పంచాయతీ అధికారులు ఐ.పంగిడి గ్రామంలో ప్రజల కోసం సరికొత్త పార్కును ఏర్పాటు చేయడానికి అనువైన ప్రభుత్వ స్థలాలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తమ వినతికి 24 గంటల్లోనే స్పందించి అధికారులు రంగంలోకి దిగడంపై జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు చౌటుపల్లి శివ స్థానిక గ్రామస్తులు, పాల్గొన్నారు



# మంత్రాలయంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్లేట్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి.

## పీడీఎస్ యూ, పిఎస్ యు

**మంత్రాలయం,జూన్ 16 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలోని స్లేట్ స్కూల్ యాజమాన్యం విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని పీడీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్, పీఎస్ యూ జిల్లా కార్యదర్శి సురేష్ లు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పాఠశాల యందు ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం ఎంఈవో 2 రాగన్న కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లేట్ స్కూల్ పాఠశాల యందు ఫీజులు 20 వేలు నుండి 40 వేల రూపాయల వరకు ఫీజులు అధిక మొత్తంలో దండుకుంటున్నారనీ విద్యార్థులకు స్టేషనరీ ఫీజు, డ్రెస్ ఫీజు,అడ్మిషన్ ఫీజు అంటూ నానా రకాల ఫీజుల పేరుతో వసూలు చేస్తున్నారనీ మండల స్థాయిలో ఫీజులు తీసుకోకుండా కార్పొరేటు స్థాయిలో ఫీజులు వసూలు చేయడం దారుణమని అన్నారు.ఈ పాఠశాల నిర్వహణ పక్క బిల్డింగ్ కాకుండా కంటైనర్లు మరియు సిమెంట్ సెడ్ల లలో నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఆ వేడి తట్టుకోలేక అస్వస్థతకు గురి అవుతున్నారు.కనుక దీనిపై అనేక సార్లు విద్యా అధికారులకు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని మండల స్థాయిలో ఫీజులు బోర్డు ను ఏర్పాటు చేయాలని లేని యెడల దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వీరేష్, రాజు, నరసప్ప , ప్రభుదాసు ,అంజి ,విజయ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రాలయంలో కేఎస్ ఆర్టీసీ బస్సు ఢీ కొని బాలుడు మృతి.

**మంత్రాలయం, జూన్ 16 నీలగిరి వార్త**

మంత్రాలయం చెట్నహళ్లి గ్రామ సమీపాన అభయ ఆంజినేయ్య స్వామి దేవాలయం వద్ద ఘోరం రోడ్డు ప్రమాదం జరిగింది. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చి దర్శనం ముగించుకొని అనంతరం చేట్నహళ్లి గ్రామ సమీపంలో ఉన్న అభయ ఆంజనేయస్వామినీ దర్శించుకుని బయటకు వచ్చి ఆటో ఎక్కే సమయంలో రోడ్డు దాటుతుండగా రాయచూర్ కు చెందిన కెఎస్ ఆర్టిసి బస్సు అతివేగంగా వచ్చి బాలుడిని గుద్దడంతో టైర్ల కింద పడి అక్కడికక్కడే కార్తీక్ అనే బాలుడు మృతి చెందాడు. భక్తులంతా మైసూర్ జిల్లా కు చెందిన వాసులుగా గుర్తించారు. అనంతరం సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.



# కూటమి ప్రభుత్వంలో పారదర్శక పాలన: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం





**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరురాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని టీడీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కొవ్వూరు లిటరరీ క్లబ్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ గత వైస్సార్సీపీ ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని మళ్లీ పట్టాలెక్కించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో పనిచేస్తోంది. మొదటి సంతకం - మెగా డీఎస్సీ:గత ప్రభుత్వం ప్రజావేదికను కూల్చివేయడమే లక్ష్యంగా పెట్టుకుంటే, మన కూటమి ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మొదటి సంతకం మెగా డిఎస్‌సి ఫైలుపై చేశారు. దీని ద్వారా 16,000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. ఇంటింటికీ కూటమి కార్యక్రమం:రాబోయే నెల రోజుల పాటు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి భాగస్వామ్య పక్షాల ఆధ్వర్యంలో ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం. ఇందులో భాగంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి గత రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన 100 ముఖ్యాంశాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి పరిపాలన అభివృద్ధి సంక్షేమ పథకాలతో పరిపాలన సాగుతుందని గడిచిన ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగులు ఘోరంగా మోసపోయారని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మడమ తిప్పిన మద్యం పాలసీ: 2024 ఎన్నికల నాటికి సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేసిన తర్వాతే మళ్లీ ఓట్లు అడుగుతానని నాడు ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి, ఆ హామీని పూర్తిగా గాలికొదిలేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారు. సంక్షేమ పథకాల రద్దు:గత ప్రభుత్వ హయాంలో పేదలకు, యువతకు అండగా నిలిచిన అనేక సంక్షేమ కార్యక్రమాలను జగన్ సర్కార్ రద్దు చేసింది. యువతకు ఇచ్చే 'నిరుద్యోగ భృతిని' నిర్దయాత్మకంగా నిలిపివేయడంతో పాటు, పేదల ఆకలి తీర్చే పవిత్రమైన 'అన్నా క్యాంటీన్లను' కూడా మూసివేయించారు. ఉపాధ్యాయులను కించపరిచారు: దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గత ప్రభుత్వం తీవ్రంగా కించపరిచింది. చదువులు చెప్పాల్సిన గురువులను తీసుకువెళ్లి వైన్ షాపుల దగ్గర కాపలా పెట్టించిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది. అసలు ఉపాధ్యాయులంటే ఆయనకు ఎందుకు అంత కక్ష? అసత్య ప్రచారాలపై ఆగ్రహం:కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల ప్రయోజనాలే పరమావధిగా మెగా డీఎస్సీ ఫైలుపై మొదటి సంతకం పెట్టి ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే... దానిని జీర్ణించుకోలేక జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై బురదజల్లుతూ, అవినీతి జరిగిందంటూ అసత్య ప్రచారాలకు తెరలేపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కంటమణి రామకృష్ణ, పీక్కి నాగేంద్ర, టీవీ రామారావు, కాకర్ల భావన, రత్నకుమారి సత్యేంద్ర, సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ, ఎంపీపీ సుంకర సత్తిబాబు, కాకర్ల నాయుడు, బి.వి. ముత్యాలరావు, పి. మురళీకృష్ణ, చిరంజీవి, దేగల సునీత, ఇందుగుల రామకృష్ణతో పాటు నియోజకవర్గంలోని భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం చేసిన జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బడిబాట కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.లింగంపేట మండలంలోని శెట్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి పలక, బలపాలను అందజేశారు. చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల హాజరు, అభ్యాస నైపుణ్యాల పెంపు, ప్రాథమిక విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించి అభినందించారు. అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నియంత్రణ కేంద్రాన్ని సందర్శించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక కిరాణా దుకాణాల యజమానులకు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించే డబ్బాలను , టిఫిన్ బాక్స్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, డిఈవో, ఎంపీడీవో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలి.

## అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్లు, కుడా ఛైర్మన్.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగర పరిధిలోని చారిత్రక, పర్యాటక ప్రాధాన్యం కలిగిన ఉర్సుగుట్ట ప్రాంతాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీవో) అజిత్ రెడ్డి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఉర్సుగుట్ట పరిసర ప్రాంతాల్లో కుడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పర్యాటకులను ఆకర్షించేలా చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ చర్యలు, సందర్శకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు.అనంతరం ఖిలా వరంగల్లు ప్రాంతంలో కొనసాగుతున్న మోటు రిజునవేషన్ అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే రంగ సముద్రం చెరువులో చేపడుతున్న పూడికతీత పనుల పురోగతిని సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.తదుపరి రంగలీల మైదానంలో కొనసాగుతున్న మైదానం చదును అభివృద్ధి పనులను పరిశీలించి నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ, వరంగల్ నగరాన్ని పర్యాటక, సాంస్కృతిక, పర్యావరణ పరంగా మరింత అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్లు సూచించారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని, ఆయా పనుల పురోగతికి సంబంధించిన వివరాలను కలెక్టర్లకు వివరించారు.

## నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత ఆలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవి గారు ఆదేశాల మేరకు సానిటేషన్ సిబ్బందితో కలిసి ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, ప్రధాన రహదారులు, భక్తులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు, మెట్లు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.
ఆలయానికి విచ్చేసే భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించడం, పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడం వంటి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు సానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.
పారిశుధ్య కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు, సిబ్బంది, సానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు. భక్తులకు స్వచ్ఛమైన, ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.





## లింగంపేట్ అంగన్వాడీ కేంద్రంలో "అమ్మ మాటా అంగన్వాడీ బాట కార్యక్రమం విజయవంతం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సూపర్వైజర్ షైని మాధ్యూ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ వెల్మల సుప్రియ హరీష్ రెడ్డి జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని లింగంపేట్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ ఆదేశాల మేరకు "అమ్మ మాట... అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెల్మల సుప్రియ హరీష్ రెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి తల్లి, చిన్నారి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా 3 సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల శారీరక, మానసిక, విద్యా వికాసానికి పునాది వంటివని, పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను అందిపుచ్చుకోవడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు కొత్త దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెల్మల సుప్రియ హరీష్ రెడ్డి సూపర్వైజర్ షైని మాధ్యూ వార్డు సభ్యులు రంజిత్ రెడ్డి, మరిపెల్లి మహేష్ గౌడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రజిత భవాని అంగన్వాడీ టీచర్లు పద్మ, రాధ తల్లులు మరియు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## సైబర్ నేరగాళ్ల ఆన్‌లైన్ మోసాల పట్ల కామారెడ్డి పోలీసుల హెచ్చరిక

**కామారెడ్డి జిల్లా ప్రతిధి: నీలగిరి వార్త:**

సైబర్ క్రైమ్ నేరముల పట్ల కామారెడ్డి పోలీసుల హెచ్చరిక ట సూచనలు:?నగరంలో ఆన్‌లైన్ ట్రేడింగ్, టాస్క్ ఆధారిత పెట్టుబడి మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని సైబర్ క్రైమ్ పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా, టెలిగ్రామ్, వాట్సాప్‌లలో తాము "ఫైనాన్షియల్ అడ్వైజర్స్" అని చెప్పుకుంటూ వచ్చే ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉచితంగా లేదా కేవలం క్లిక్‌లకే ఎవరూ డబ్బులు ఇవ్వరు.?కమిషన్ ఇస్తామంటూ ముందే డబ్బులు డిపాజిట్ చేయమంటే అది 100% మోసమే.?ఒకవేళ ఇలాంటి మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలి లేదా ఒఒఒ.ఎఎవతీ-ఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ లో ఫిర్యాదు చేయాలి."ఆశ దురాశగా మారి, ఆపై సర్వస్వం కోల్పోయేలా చేసే" ఇలాంటి ఆన్‌లైన్ ఉచ్చుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులను క్లిక్ చేయడం, గుర్తుతెలియని ఖాతాలకు డబ్బులు పంపడం తక్షణమే ఆపాలి. పార్ట్-టైమ్ ఉద్యోగాలు, ఆన్‌లైన్ రివ్యూల పేరుతో నగరంలో సైబర్ మోసాలు రోజురోజుకూ పెచ్చుమీరిపోతున్నాయి. గూగుల్ లేదా సోషల్ మీడియాలో హోటళ్లు, రెస్టారెంట్లకు రేటింగ్స్ ఇస్తే చాలు.. ఇంట్లో కూర్చునే వేలల్లో సంపాదించవచ్చంటూ నమ్మించి, విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో సుమారు 20 మందికి పైగా అమాయకుల నుండి సైబర్ ముఠాలు ఏకంగా రూ. 42 లక్షలకు పైగా గుంజినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి.లిమోసం జరిగింది ఇలా, బాధితులకు ముందుగా గుర్తు తెలియని వ్యక్తుల నుండి వాట్సాప్ (ఔష్ఠ్ఛరాూజూజూ) లేదా టెలిగ్రామ్ లో మెసేజ్‌లు వస్తాయి. "కొన్ని లింకులు ఇస్తాం, వాటిని క్లిక్ చేసి హోటళ్లకు 5-స్టార్ రేటింగ్ ఇస్తే చాలు.. రోజుకు రూ. 1000 నుండి రూ. 3000 సంపాదించవచ్చు" అని ఆశ చూపుతారు. ప్రారంభంలో నమ్మకం కలిగించడానికి నిజంగానే చిన్న మొత్తంలో (రూ. 150 - రూ. 500) కమిషన్ ఖాతాల్లో వేస్తారు. డబ్బులు నిజంగానే వస్తున్నాయని నమ్మిన తర్వాత, బాధితులను ఒక ప్రత్యేకమైన టెలిగ్రామ్ గ్రూప్‌లోకి చేరుస్తారు. అక్కడ టాస్క్‌ల స్థాయిని పెంచుతారు."మీరు రూ. 10,000 పెట్టుబడి పెడితే, మీకు 30% కమిషన్‌తో కలిపి రూ. 13,000 రీఫండ్ వస్తుంది" అని చెప్తారు. ఇలా ఎక్కువ లాభాల కోసం బాధితులు పెద్ద మొత్తంలో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయడం మొదలుపెడతారు. తీరా భారీగా డబ్బులు జమ అయ్యాక, ఆ స్కామర్లు అకౌంట్లను బ్లాక్ చేసి డబ్బులతో పారిపోతారుఉదాహరణకి ?వైజాగ్‌కు చెందిన ఒక మహిళకు ఇలాగే వాట్సాప్‌లో మెసేజ్ వచ్చింది. హోటళ్లకు రేటింగ్‌లు ఇస్తూ మొదట్లో కొద్దిగా సంపాదించింది. ఆ తర్వాత కేటుగాళ్లు ఆమెను టెలిగ్రామ్ గ్రూప్‌లోకి మార్చి, 30 శాతం కమీషన్ వస్తుందని నమ్మించారు. భారీ లాభాల ఆశతో ఆమె ఏకంగా రూ. 6 లక్షల కంటే ఎక్కువ మొత్తాన్ని స్కామర్ల ఖాతాల్లోకి బదిలీ చేసింది. ఆ తర్వాత విత్‌డ్రా చేసుకునే ఆప్షన్ లేకపోవడం, వారు రెస్పాండ్ కాకపోవడంతో తాను మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించింది.లాటరీ వచ్చిందని మెయిల్స్, ఎస్ఎంఎస్, కాల్స్ వస్తే వాటిని ఖచ్చితంగా అనుమానించాల్సిందే. డబ్బు ఆశ చూపించి సైబర్ నేరగాళ్లు మీ ఖాతాను ఖాళీ చేసే ప్రయత్నమని గ్రహించండి. అత్యాశతో వాటికి స్పందిస్తే అంతే సంగతులు. లాటరీ మోసాలపై అవగాహన పెంచుకోండి.




## నాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం

**హాజరైన స్థానిక కౌన్సిలర్లు వాసాల లావణ్య శ్రీనివాస్, కాశ శ్రీనివాస్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం నాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం, పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ లు వాసాల లావణ్య శ్రీనివాస్, కాశ శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వత్సల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సంగేపు లత, ఉపాధ్యాయులు ఉమాదేవి, రజిత, కమలాకర్ రెడ్డి, శైలజ, సనా తో పాటు స్థానికులు శంకర్ తదితరులు అంగన్వాడి టీచర్ ఆశ వర్కర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## మాజీమంత్రి హరీష్ రావు ను కలిసిన చల్మెడ.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనం మంగళవారం జరగగా ఈ కార్యక్రమానికి వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కి వేములవాడ రాజన్న స్వామివారి కండువాతో స్వాగతం పలికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.





## రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం

**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగా కామారెడ్డి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జిల్లాలో విశేష స్పందన లభించిందని, ప్రతి శాఖ అధికారి, ఉద్యోగి అంకితభావంతో పనిచేయడం వల్ల ఈ ఘనత సాధ్యమైందన్నారు. జిల్లాకు వచ్చిన ఈ గుర్తింపు గర్వకారణమని పేర్కొన్నారు. ఇంకా మన జిల్లా అగ్రస్థానాన్ని కొనసాగించేందుకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సభ్యత్వ నమోదు గడువును జూలై 31 వరకు పొడిగించినందున, పెండింగ్‌లో ఉన్న నమోదులను పూర్తిచేసి జిల్లాను మరింత ముందంజలో నిలపాలని సూచించారు. ఇప్పటివరకు అందించిన సహకారానికి అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఉత్సాహం, నిబద్ధతతో కార్యక్రమాన్ని కొనసాగించి కామారెడ్డి జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో ,నిలబెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరంఅంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ శాఖ సిబ్బంది రక్తదానం చేశారు. అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని 25 వ రూమ్ నెంబర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ప్రాణదానం చేయడమే నని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అవసరమైన సమయంలో రక్త నిల్వలు అందుబాటులో ఉండేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. రక్తదానం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని, ఇది సురక్షితమైన మానవతా దృక్పథంతో కూడిన సేవ అని తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న సిబ్బందిని కలెక్టర్ అభినందించి, సమాజంలో రక్తదానం పై మరింత అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి, వివాహానికి నిరాకరణ,

## ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో నిందితుడు అరెస్ట్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మట్వాడ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడైన వబులోజు పృద్వీరాజ్, సత్యం, వయస్సు 29 సంవత్సరాలు, కులం: వడ్రంగి, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, స్వస్థలం: ఎ.చీశీ.11-25-530/1, కొత్తవాడ, వరంగల్, ప్రస్తుతం కాపువాడ, హన్మకొండ ను ఈ రోజు పోలీసులు అరెస్ట్ చేశారు.ఫిర్యాదు మేరకు, బాధితురాలు మైనర్‌గా ఉన్న సమయంలోనే నిందితుడు ఆమెతో శారీరక సంబంధాలు పెట్టుకున్నాడని, అనంతరం కూడా సంబంధాన్ని కొనసాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితురాలు వివాహం చేసుకోవాలని కోరగా, నిందితుడు కుల భేదాలను కారణంగా చూపుతూ వివాహానికి నిరాకరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన బాధితురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు అందడంతో మట్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి ఈ రోజు అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నారు.కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.



# వరంగల్ జిల్లా బి. జె. పి.దార్మిక పరిషత్ కమిటీ సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు (ధార్మిక పరిషత్) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జరిగినది.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా,దేవాలయాల సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్,దేవి ప్రసాద్, రాష్ట్ర జాయింట్ కన్వీనర్లు,పోషాల శ్రీనివాస్ గౌడ్ రామగౌడ్, మణిద్వీప్ కళ్యాణ్, మడిపల్లి నాగరాజు గౌడ్, కందుకూరి శ్రీనివాస్,బొల్లెపెల్లి మహేష్ గౌడ్, తాళ్లపేల్లి రమేష్ గౌడ్,మధుగుల రవీంద్ర శర్మ, కొంగ రజిత తదితరులు పాల్గొనడం జరిగింది.



# వేగవంతంగా డీసిల్టేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి.

### బల్దియా ప్రత్యేక అధికారి/ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.

### హన్మకొండ నగర పరిధి లో నాలాల డీసిల్టేషన్ పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వేగవంతంగా డీసిల్టేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని బల్దియా ప్రత్యేక అధికారి/ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హన్మకొండ పరిధి లోని జవహర్ కాలనీ, ప్రెసిడెంట్ స్కూల్, రాజాజీ నగర్, నయీమ్ నగర్ ప్రాంతాలలోని నాలాలను ప్రత్యేకాధికారి నేరుగా పరిశీలించి సమర్ధవంతంగా పూర్తి చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీసిల్టేషన్ పూర్తి చేసుకున్న నాలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ మాట్లాడుతూ కొద్ది స్థాయి లో డీసిల్టేషన్ పెండింగ్ లో ఉన్న ప్రాంతాల్లో కూడా వెంటనే పూర్తి చేయించి, అవసరమున్న ప్రాంతాలలో లోతుగా డీసిల్టేషన్ చేయించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు



# అగ్రహారం జోడాంజనేయస్వామి ఆలయ ఈఓ గా అనిల్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జోడాంజనేయ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా నాగుల అనిల్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రేడ్ -1 ఈవో స్థాయి అధికారి అయిన అనిల్ కుమార్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు విధుల్లో చేరారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా ఈఓ అనిల్ కుమార్ అన్నారు.



# అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.





### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజల భద్రతే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. తమ పరిసరాల్లో ఎవరైనా గుర్తు తెలియని లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్‌లో సీసీఎస్ (జజూ) పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనుమానితుల తనిఖీలను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా తనిఖీల్లో పాల్గొని పోలీసుల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన కొందరు నేరస్థులు వరంగల్ నగరానికి చేరుకుని ఇళ్ల చోరీలు, చైన్ స్నాచింగ్‌లు మరియు ఇతర ఆస్తి నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలను కలిపే ప్రధాన రైల్వే జంక్షన్లుగా వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు ఉండటంతో నేరస్థులు రైలు మార్గాల ద్వారా ఇక్కడికి చేరుకుని నేరాలకు పాల్పడి, అనంతరం తిరిగి తమ స్వస్థలాలకు వెళ్లిపోతున్నారని తెలిపారు.
ఈ తరహా నేరాలను అరికట్టేందుకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వీటిలో రెండు బృందాలు వరంగల్ రైల్వే స్టేషన్‌లో, మరో రెండు బృందాలు కాజీపేట రైల్వే స్టేషన్‌లో ప్రభుత్వ రైల్వే పోలీసులు (+ ్రా), రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (్రాఖీ) సహకారంతో విధులు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుంచి వచ్చే రైళ్లలో ప్రయాణించే అనుమానిత వ్యక్తులను ఈ ప్రత్యేక బృందాలు గుర్తించి వారి సామగ్రితో పాటు పూర్తిస్థాయిలో తనిఖీ చేస్తున్నాయని తెలిపారు. వారి వ్యక్తిగత వివరాలను సేకరించి, వేలిముద్రలు, ఫొటోలు తీసి, ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతతో పాటు పోలీసు శాఖ వద్ద ఉన్న ఆధునిక డేటాబేస్‌లతో సరిపోల్చి పరిశీలిస్తున్నామని వివరించారు.తనిఖీల సమయంలో ఎవరైనా వ్యక్తి గతంలో నేరాలకు పాల్పడినట్లు రికార్డుల్లో ఉన్నట్లయితే, పోలీసుల వద్ద ఉన్న సాంకేతిక పరికరాల ద్వారా క్షణాల్లో ఆ వివరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అటువంటి సందర్భాల్లో వెంటనే అప్రమత్తమై సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని చెప్పారు.అదేవిధంగా తనిఖీల సందర్భంగా సేకరించిన అనుమానితుల వివరాలను రికార్డుల రూపంలో భద్రపరుస్తున్నామని, నాలుగు మంది సభ్యులతో కూడిన ప్రతి ప్రత్యేక బృందం షిఫ్ట్‌ల వారీగా నిరంతరం విధులు నిర్వహిస్తూ అంతర్రాష్ట్ర నేరస్థుల కదలికలపై నిఘా ఉంచుతోందని కమిషనర్ తెలిపారు.ఈ తనిఖీల్లో క్రైమ్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, జీఆర్‌పీ డీఎస్పీ కృపాకర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, కాజీపేట ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్ఐ అభినవ్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


# ఫార్మసీ ఆఫీసర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తా.

### డి ఎం హెచ్ ఓ. డా. డి.ఎస్. రామ్ కుమార్.

### ఆధ్వర్యంలో నూతన ఐవీనూకు ఘన సన్మానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషు హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ఐవీనూ)గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ డి.ఎస్. రామ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ుళూూ రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ డి.ఎస్. రామ్ కుమార్ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ఫార్మసీ ఆఫీసర్లు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను సంఘ ప్రతినిధులు వారి దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా జిల్లా కేంద్రం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వ్యాక్సిన్ల రవాణా కోసం ప్రత్యేక వ్యాక్సిన్ వాహనాలు కేటాయించడం, సెంట్రల్ మెడిసిన్స్ రవాణాకు ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయడం, ప్రతి ్రాఐజలోని ఫార్మసీ స్టోర్లలో ఎయిర్ కండీషనర్లు ఏర్పాటు చేయడం, గడువు సమీపించిన లేదా గడువు ముగిసిన మందుల సరఫరాను నివారించేలా చర్యలు చేపట్టడం, ప్రతి నెలా ఐవీనూ ఛాంబర్‌లో ఫార్మసీ ఆఫీసర్లతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సమస్యలపై స్పందించిన ఐవీనూ డాక్టర్ డి.ఎస్. రామ్ కుమార్ , ఫార్మసీ ఆఫీసర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ నిబంధనల మేరకు సాధ్యమైన అన్ని చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఫార్మసీ ఆఫీసర్ల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజారోగ్య వ్యవస్థలో ఫార్మసీ ఆఫీసర్లు కీలక భూమిక పోషిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారం



ద్వారా ప్రభుత్వ వైద్య సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవల అందజేత అనే ద్వంద్వ లక్ష్యాలతో సంఘం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.వో కొల రాజేష్, డి ఐ వో డా. జ్ఞానేశ్వర్,డెమో అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జి. సతీష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. శైలజ, కోశాధికారి పి. శ్రీదేవి, నాయకులు నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సుచరిత, జ్యోతి, సునీత, విజయ, స్వరూప, అన్వేష్, రాకేష్, మమత, అనిత, అనూష, విజేత, సుస్రిత తదితరులు పాల్గొన్నారు.ఫార్మసీ ఆఫీసర్ల సమస్యల పట్ల నూతన ఐవీనూ సానుకూలంగా స్పందించడం పట్ల జిల్లా ఫార్మసీ ఆఫీసర్లు మరియు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో.

# ములుగు ప్రభుత్వ పాఠశాలల బాలికలకు 50 సైకిళ్ల పంపిణీ.





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి బాలికలకు 50 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు ములుగు కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సేవా కార్యక్రమానికి రోటేరియన్ కోరే చంద్రమౌళి (రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్), హైదరాబాద్‌కు చెందిన రోటేరియన్ మలపాటి మల్లికార్జున్ రెడ్డి సహకారంతో పాటు సాయి వంశీ ప్రాజెక్ట్స్ సంస్థ తమ జూ= నిధుల ద్వారా ఆర్థిక సహాయం అందించింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా, ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఞూూ గౌరవ అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు నడిచి వచ్చే బాలికలకు సమయం ఆదా కావడంతో పాటు వారి విద్యాభివృద్ధికి ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ గతంలో మంగపేటలో 100 సైకిళ్ల పంపిణీ చేయడంతో పాటు, ఇటీవల పేద కుటుంబాలు స్వయం ఉపాధితో జీవనం సాగించేలా 50 కుట్టు మిషన్లను కూడా అందజేసిన సేవలను గుర్తు చేస్తూ క్లబ్ సభ్యులను అభినందించి సన్మానించారు. అనంతరం క్లబ్ ప్రతినిధులు మంత్రి సీతక్క ని శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు గణేష్ కుమార్, కార్యదర్శి పొన్న హరినాథ్, కోశాధికారి కుమార్, బేతి అశోక్ బాబు, అనిల్, రత్నాకర్, కిరణ్, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

## శ్రీ భద్రకాళి అమ్మవారి ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో.

# ధాన్యాధివాసం, ఫల, పుష్ప, శయ్యాది వాసాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో అనగా దివి: 17-06-2026 బుధవారం రోజున పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామివారి చేతుల మీదుగా తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆలయ ధర్మకర్తలు, భక్తులు, దాతలు అందరి సమక్షంలో ఉదయం గం। 08-36 ని॥లకు ఎంతో వైభవంగా ప్రతిష్ఠించబడబోయే ఆలయ ధ్వజస్తంభానికి మంగళవారం ధాన్యాదివాసం, ఫల, పుష్ప, శయ్యాది వాసాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండి సాయంకాలం వరకు ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు అధ్వర్యవమున అనేక మంది వేదపండితులు, ఋత్విక్కులతో వరంగల్ మహానగర సుప్రసిద్ధి ఆగమ శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ గణేశ ఆత్రేయ శర్మ క్రతువు నిర్వహించే విధానం భక్తులకు ఒక అనిర్వచనీయమైన అనుభూతిని కలిగించింది. మూడు గంటల పాటు పలు విధములైన హటరీమాలు, అభిషేకాలు భక్తులను పరవశింపజేసింది. తీవ్రమైన ఎండను కూడా లెక్కజేయకుండా ఈ క్రతువులో భక్తులు మునిగిపోవడం చూపరులను ఆశ్చర్యచకితులను చేసింది. ఉదయం 10 గంటలకు మొదలైన కార్యక్రమం 2 గంటల వరకు జరుపబడి పూర్తికాగానే జరువబడిన నవనవిధి పూర్తయ్యేంతవరకు భక్తులకు సమయం తెలియలేదు. అనంతరం ప్రసాదం స్వీకరించి వెళ్ళారు. మళ్ళీ ఈ క్రతువును దర్శించడానికి సాయంకాలం గం॥ 04-00ల వరకే దేవస్థానం వద్ద భక్తులు గుమికూడారు. సాయంకాలం గం॥ 07-00లకు ధాన్యాదివాసం, ఫల, పుష్ప, శయ్యాది వాసములు అన్ని జరుపబడి నీరాజన మంత్రపుష్పములు, మహాప్రసాద వితరణతో ఈ రోజు కార్యక్రమం పూర్తయింది. రేపు ఉదయం గం॥ 06-00లకు మళ్ళీ ఈ ధ్వజస్తంభక్రతువు ప్రారంభమౌతుంది. గం॥08-36 ని॥లకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ. భక్తులు ఈ ధ్వజస్తంభం ప్రతిష్ఠా నిమిత్తం ఆరోహణ జరుగుతుండటం దర్శించడం వల్ల ఒక మహా పుణ్యాన్ని ప్రజలు పొందుతారని అర్చకులు తెలిపారు. మంగళవారం కార్యక్రమంలో దాతలు జారతి వెంకటేశ్వర్లు, గోపాల విజయ్ కుమార్, పుప్పాల శివశంకర్, మూల రాంమూర్తి, బొమ్మగాని కృష్ణమూర్తి, పురం సతీష్ కుమార్ తో పాటు దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతికుమార్, అనంతుల శ్రీనివాస్ తదితరులతో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.



## హృదయాన్ని హత్తుకునే పోలీసుల సేవ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ గిర్మాజిపేట ప్రాంతానికి చెందిన 6 సంవత్సరాల చిన్నారి ఇంటి నుండి తప్పిపోయి కనిపించకుండా పోయింది. ములుగు రోడ్డులో ఆ చిన్నారిని మా దీజూ అధికారి గుర్తించారు. చిన్నారి తన వివరాలను చెప్పలేక పోవడంతో, దీజూ కానిస్టేబుల్ నరేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ఆమె నివాసాన్ని గుర్తించి కుటుంబ సభ్యులను సంప్రదించారు. జెడ్. రాజేందర్ సమక్షంలో చిన్నారిని ఆమె తల్లికి సురక్షితంగా అప్పగించారు. తమ బిడ్డను క్షేమంగా అప్పగించినందుకు చిన్నారి తల్లి పోలీసు అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సేవలను అభినందించారు. చిన్నారిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు చేరవేసిన కానిస్టేబుల్ నరేష్ కి, జెడ్. రాజేందర్ కి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులందరికీ అభినందనలు.




## ఎస్ అండ్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ నూతన కమిటీ

### జిల్లా చైర్మన్ గా నానబాల ప్రధాన కార్యదర్శిగా అర్వపల్లి

**ఖమ్మం, నీలగిరి వార్త జూన్ 16:**

ఎస్ అండ్ ఆర్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సంస్థ ఖమ్మం జిల్లా నూతన బాధ్యుల కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నుకున్న కమిటీ సభ్యుల పదవి స్వీకరణ కార్యక్రమం ఖమ్మంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా చైర్మన్ గా నానబాల రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అర్వపల్లి నగేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా నాయకులు మాట్లాడుతూ, సమాజంలోని బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు గురైన బాధితులకు న్యాయం అందించేందుకు సంస్థ తరఫున నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు హ్యూమన్ రైట్స్ సభ్యులు పాల్గొని నూతన బాధ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.





# పభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జూన్ 16:**

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయ సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉర్సు కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రకాశ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ 40 వ డివిజన్ అధ్యక్షులు మీర్జా అక్తర్ హాజరయ్యారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్స్‌ను మీర్జా అక్తర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



# డిజిటల్ లావాదేవీలను సద్వినియోగం చేసుకోవాలి.






## పీఓఎస్ యంత్రాల ద్వారా సులభతరంగా స్త్రీ నిధి రుణాల చెల్లింపులు.

### బల్దియా ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.

### వివిధ సమాఖ్యలకు పీఓఎస్ యంత్రాలు అందజేత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పీఓఎస్ (పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలను సద్వినియోగం చేసుకుని డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని బల్దియా ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సమాఖ్యలకు పీఓఎస్ యంత్రాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించేందుకు స్త్రీ నిధి ఆధ్వర్యంలో సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలకు ఉచితంగా పీఓఎస్ యంత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ యంత్రాల ద్వారా సభ్యులు బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్త్రీ నిధి రుణాల చెల్లింపులు చేయడంతో పాటు వెంటనే రసీదు పొందవచ్చని చెప్పారు.

పీఓఎస్ యంత్రాల ద్వారా స్త్రీ నిధి రుణాలను సులభతరంగా, పారదర్శకంగా చెల్లించుకోవచ్చని పేర్కొన్నారు. ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ప్రస్తుతం హనుమకొండ పరిధిలో 56, వరంగల్ పరిధిలో 45 పీఓఎస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నామని, భవిష్యత్తులో అన్ని సమాఖ్యలకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పీఓఎస్ యంత్రాల వినియోగంపై సభ్యులు సాంకేతిక అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. బ్యాంక్ లింకేజీలు, రుణాల వసూళ్లు, నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పీఏ) తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ విషయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు చొరవ చూపాలని కలెక్టర్ అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్త్రీ నిధి రుణాల అమలులో నగరం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈసారి జాతీయ స్థాయిలో కూడా అవార్డు సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రుణాల ప్రయోజనాలను కేవలం రెగ్యులర్ స్వయం సహాయక సంఘాలకే పరిమితం చేయకుండా ఇతర అర్హులైన గ్రూపులకు కూడా విస్తరించాలని, మరింత మంది మహిళలను ఆర్థిక సాధికారత దిశగా ముందుకు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఆర్పీలు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ సైదిరెడ్డి, మేనేజర్ కపిల్, టీఎంసీ రమేష్, అసిస్టెంట్ మేనేజర్లు వెంకట్, సుప్రియ, సతీష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రవీణ్, రజిత, శ్రీలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# భవానిశంకరాలయం విగ్రహప్రతిష్ఠ

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 16**

కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం – నూతన అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోల నాయకులు,టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో నేడు పలు మర్యాదపూర్వక కార్యక్రమాలునిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కరీంనగర్ భగత్‌నగర్‌లోని టీఎన్జీవోల కాలనీలో నిర్మితమైన శ్రీ భవాని శంకరాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికిసంబంధించిన ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ కి అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ ఆర్డీవో శర్మిల ని ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగాకలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా జిల్లా రెవెన్యూ అధికారిగా (డీఆర్ఓ) బాధ్యతలు చేపట్టిన కె. స్వామినిమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ జిల్లాభివృద్ధికి కృషి చేయాలనికోరారు.కార్యక్రమాలలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ గూడ ప్రభాకర్ రెడ్డి గంగారపు రమేష్ గౌడ్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి కొమ్మర శ్రీనివాస్ రెడ్డి మహిళా నాయకులు శారద సునీత శైలజ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోటరామస్వామి కార్యదర్శి శంకర్ సంఘం నాయకులు కరుణాకర్ లవ కుమార్ నారాయణ శ్రీనివాస్ అన్నాడి శ్రీనివాస్ రెడ్డి రవీందర్ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ కనక దుర్గమ్మకు అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర సమర్పణ

**నీలగిరి వార్త ప్రతినిధి**

సిరిసిల్ల చేనేత కళారత్న విజయ్ కుమార్ అద్భుత సృష్టి.. వారం రోజులు శ్రమించి 200 గ్రాముల బరువుతో రూపకల్పన తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు, 'చేనేత కళా రత్న' అవార్డు గ్రహీత నల్ల విజయ్ కుమార్ మంగళవారం నాడు ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని సందర్శించారు. తన తండ్రి, ప్రముఖ చేనేత శిల్పి అవార్డు గ్రహీత స్వర్గీయ నల్ల పరంధాములు గారి స్ఫూర్తితో, వారి అడుగుజాడల్లో నడుస్తూ తాను ప్రత్యేకంగా నేసిన అత్యంత విలక్షణమైన పట్టుచీరను శ్రీ కనకదుర్గఅమ్మవారికి అలంకరణ చేయవలసినదిగా ఆలయ ఈవో వికె శీనా నాయక్ కు అందజేశారు.

**' అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీర' ప్రత్యేకతలు:**

చేనేత రంగానికే మచ్చుతునకగా నిలిచిన ఈ పట్టుచీరను విజయ్ కుమార్ వారం రోజుల పాటు రాత్రింబవళ్లు శ్రమించి మగ్గంపై అద్భుతంగా మలిచారు.

పరిమాణం ఓ బరువు: ఈ అద్భుత పట్టుచీర పొడవు 5.5 మీటర్లు (ఐదున్నర మీటర్లు), వెడల్పు 48 ఇంచులు ఉంటుంది. ఇంత పెద్ద పరిమాణం ఉన్నప్పటికీ, దీని బరువు కేవలం 200 గ్రాములు మాత్రమే కావడం విశేషం.ఈ పట్టుచీరను సాంప్రదాయ, ఆకర్షణీయమైన 'ఇక్కత్ డిజైన్' వచ్చేలా అత్యంత నైపుణ్యంతో రూపొందించారు.ఈ చీరను మడతపెడితే సులభంగా ఒక చిన్న అగ్గిపెట్టెలో ఇమిడిపోతుంది.ఈ సందర్భంగా చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ.. "గతంలో నేను తయారు చేసిన ప్రతి సరికొత్త చేనేత సృష్టికి ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆశీస్సులు లభించాయి. ఎల్లప్పుడూ దుర్గమ్మ తల్లి దీవెనలు మాపై ఉండాలని కోరుకుంటూ ఈ సరికొత్త పట్టుచీరను సమర్పించి, అమ్మవారి కృపకు పాత్రులం కావడం ఎంతో సంతోషంగా ఉంది. గతంలో మేము 'ఆపరేషన్ సింధు' పేరిట



అద్భుతమైన శాలువను తయారు చేసి భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ కి అందించి, వారి చేతుల మీదుగా ఘనమైన ప్రశంసలు పొందాము. ప్రధాని ప్రశంసలు పొందిన అదే స్ఫూర్తితో, చేనేత కళా నైపుణ్యాన్ని చాటుతూ ఈ చీరను రూపొందించడం జరిగింది.అమ్మవారికి సమర్పించిన ఈ అద్భుతమైన చేనేత కళాఖండాన్ని ఆలయఈవో శీనానాయక్ పరిశీలించి,అసాధారణ ప్రతిభ చూపిన చేనేత కళాకారుణ్ణి ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహిస్తున్న రీతిగా మన సంప్రదాయకళలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని శీనానాయక్ కోరారు.

# ధర్మారం లో గాల షెడ్యూల్డ్ కులముల బాలుర( ఏస్సి) వసతి గృహం లో ప్రవేశానికి దరఖాస్తులు

## వసతి గృహ సంక్షేమ అధికారి ప్రవీణ్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలములోని ధర్మారం లో గాల షెడ్యూల్డ్ కులముల బాలుర( ఎషె ) వసతి గృహం లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. వసతి గృహం లో మూడవ తరగతి నుండి పదో తరగతి వరకు వంద మందికి సరిపడా స్వంత భవనం ఉందని. ఇప్పటికే వసతి గృహం లో 45 మంది విద్యార్థులు ఉన్నారని మరో 55 మంది చేరేందుకు ఖాళీలు ఉన్నాయన్నారు. అసక్తి గలవారు ఆదాయ ధృవీకరణ పత్రం. కుల ధృవీకరణ పత్రం. ఆధార్ కార్డు జిరాక్స్. మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ తో సంప్రదించ గలరని వార్డెన్ ప్రవీణ్ కోరారు.






# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతి నిధి జూన్ 16**

ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూలుచేస్తూతల్లిదండ్రులను పిప్పి చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ఏఏ పాఠశాలకు ఎంత ఫీజులు ఏ కళాశాలలకు ఎంత ఫీజులు అని ప్రభుత్వం నియంత్రణ చేయాల్సి ఉంది ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల కళాశాల దోపిడీని అరికట్టాలి ప్రభుత్వం లక్షలాది రూపాయలు తల్లిదండ్రుల నుండి దోచుకున్న దీనిని పట్టించుకోవడం లేదు జిల్లా స్థాయిలో పర్యవేక్షించాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలతోకుమ్ముకవుతున్నారు ఎన్ని ఫిర్యాదు చేసిన దానిపై చర్యలు లేవు విచారణ లేదు యదేచ్ఛగా దోపిడీ చేయడానికి వారికి లైసెన్స్ ఇచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారు.+.ా. మీా చీూ 91 తేదీ 6-08-2009 ప్రకారం ప్రైవేటుపాఠశాలలు కనీసం మూడు దుకాణాల వివరాలను ప్రకటించాలి. పుస్తకాలు నోట్బుక్స్ స్టేషనరీని స్కూల్ కౌంటర్లో విక్రయించిన అది చీశీ చీశీ జూతీశీటఞ చీశీ శ్రీశీం ప్రతిపాదకన మాత్రమే ఉండాలి. తల్లిదండ్రులు నిర్దిష్ట దుకాణం లేదా స్కూల్ నుంచి కొనుగోలు చేయాలని బలవంతం చేయరాదు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు బుక్కులు డ్రెస్సులు అమ్మిన విద్యాశాఖ అధికారి తెలిసిన ఏమీ తెలియనట్లు ప్రవర్తిస్తున్నారు దీనిపై ఇప్పటికైనా అధికారులు స్పందించాలని లేని పక్షాన విద్యాశాఖ అధికారుల తీర్పు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు , నిరాహార దీక్షలు నిర్వహిస్తాము బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ యువజన సంఘం నాయకులు మాదాసు సంజీవ్ తెలిపారు.



# 54వ డివిజన్‌లో ఘనంగా 'బడిబాట' కార్యక్రమం..

## కార్పొరేటర్ జి. ఉమారాణి

**నీలగిరివార్త కరీంనగర్ ప్రతి నిధి జూన్ 16**

కరీంనగర్ నగరంలోని 54వ డివిజన్ పరిధిలో గల అంగన్‌వాడీ స్కూల్‌లో మంగళవారం 'బడిబాట' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ బడులలో చేరికలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ జి. ఉమారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో మేలు చేస్తాయని, ఇక్కడ అందించే పౌష్టికాహారం, ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని అన్నారు. అర్హులైన పిల్లలందరినీ తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వరలక్ష్మి, ఆయా, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బడిబాటలో భాగంగా చిన్నారులకు అంగన్‌వాడీ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.



# ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేశ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేశ్ మాట్లాడుతూ ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేశ్ పిలుపునిచ్చారు. పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించు కునేందుకు లోక్ అదాలత్ ఉత్తమ వేదిక అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమయం, ధనం ఆదా చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని ఎస్సై రమేష్ కోరారు.


# వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి 5 వ వార్డులో ప్రమాదకర విద్యుత్ స్తంభాలు తొలగింపు

## స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించిన స్పందన కరువు

## కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ చొరవతో పనులు ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ నాంపల్లి హామ్లెట్ గ్రామం బొజ్జపల్లి లో మంగళవారం ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి తొలగించారు. ఈ సందర్భంగా స్థానికులు పలుమార్లు సంబధిత అధికారులకు విన్నవించినప్పటికీ విద్యుత్ స్తంభాలను తొలగించలేదని అన్నారు. స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ చొరవతో నేడు స్తంభాలను తొలగించి వేరే చోట ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే తెనుగుపల్లి లో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు 9వీవీ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరగా ఏఈ స్పందించి తక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ కు ఏఈ దురుశెట్టి అరవింద్ కు అలాగే విద్యుత్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.





# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొండి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



పెండింగ్ కేసులు పరిష్కరించుకోండి వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల ప్రజలు ఈ నెల 20న నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం పిలుపునిచ్చారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదిక అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారానికి సంబంధిత పక్షాలు సహకరించాలని కోరారు.రాజీ పడ దగిన కేసులకు ఇరువర్గాల పరస్పర అంగీకారంతో క్రిమినల్ కంపోండబుల్ కేసులు,సివిల్ వివాదాలు,ఆస్తి విభజన కేసులు,కుటుంబ, నిర్వహణ కేసులు,వైవాహిక వివాదాలు,బ్యాంకు రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం కేసులు,చెక్ బౌన్స్ కేసులు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చిన్నచిన్న పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ దగిన కేసులు పరిష్కరించు కోవచ్చు అని తెలిపారు.

# వీధి కుక్కల భారి నుండి ప్రజలను కాపాడాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు వినతి

## సిపిఐ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ కడారి రాములు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కమిషనర్ గారికి వీధి కుక్కల భారి నుండి ప్రజలను కాపాడాలని వెంటనే వీధిలో ఉన్నటువంటి పల్వార్డులలో కుక్కలను పట్టి ప్రజలకు ఇబ్బందులు జరగకుండా అదేవిధంగా గోర్లను మేకలను కోళ్లను పూర్తిస్థాయిలో కొరికివేస్తున్నాయ ని వెంటనే కుక్కలను పట్టి ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ కడారి రాములు సిపిఐ నాయకులు గాజుల పోశెట్టి మురళి రాయనర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.